LVPEI
So that all may see
LV Prasad Eye Institute

వార్తలు @
ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ

సెప్టెంబరు 2020

పురస్కారాలు & గౌరవాలు

డా॥ మొహమ్మద్ జావేద్ అలీ 2020 సంవత్సరానికి అమెరికన్ అకాడమీ ఆఫ్ ఆఫ్థాల్మాలజీ-అమెరికన్ సొసైటీ ఆఫ్ ఆఫ్థాల్మిక్ ప్లాస్టిక్ అండ్ రీకన్‌స్ట్రక్టివ్ సర్జరీ (ఎఎవో-ఎఎస్ఓపిఆర్ఎస్)చే స్థాపించబడిన అత్యంత ప్రతిష్టాత్మకమైన 'లెస్టర్ టి జోన్స్ సర్జికల్ అనాటమీ అవార్డ్' చే సత్కరించబడ్డారు. ఇది ఆఫ్తాల్మిక్ ప్లాస్టిక్ అండ్ రీకన్‌స్ట్రక్టివ్ సర్జరీల రంగంలో ఆయన చేసిన విశిష్ట కృషికి గుర్తింపుగా ఇవ్వబడింది.

డా॥ అభినవ్ రెడ్డి కేతిరి: డా॥ వివేక్ సింగ్ విద్యార్థి; మణిపాల్ అకాడమీ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ (మహె) నుంచి పీహెచ్‌డీ పొందారు. ఇది ఎల్విపిఇఐ మహె భాగస్వామ్యంతో పూర్తయిన మొట్టమొదటి పీహెచ్‌డీ

డా॥ నిరంజన్ కె పెహెరే: పశ్చిమ ఆఫ్రికా మోన్రోవియాలోని లైబీరియా కాలేజ్ ఆఫ్ ఫిజీషియన్స్ అండ్ సర్జన్స్ (ఎల్‌సిపిఎస్)కు 'ఫెల్లో'గా నియమితులయ్యారు.

డా॥ పద్మజా కుమారి రాణి: 'బిఎంజె (బ్రిటిష్ మెడికల్ జర్నల్) కేస్ రిపోర్ట్స్' కు 'గ్లోబల్ హెల్త్ అసోసియేట్ ఎడిటర్'గా నియమితులయ్యారు.

డా॥ స్వప్న షాన్‌బాగ్: ఇండియన్ జర్నల్ ఆఫ్ ఆఫ్థాల్మాలజీ సంపాదకవర్గానికి 'అసోసియేట్ ఎడిటర్ - ఆక్యులర్ సర్ఫేస్'గా నియమితులయ్యారు.

ఒక జీవితకాల అనుభవం

ఫాకల్టీగా మారిన ఫెల్లోలు డా సుష్మ జయన్న మరియు డా మహేష్ భారతి, మరియు అడ్మినిస్ట్రేటర్ టి సురేష్‌లు పశ్చిమ ఆఫ్రికాలోని మన్రోవియాలో ఉన్న ఎల్విపిఇఐ విదేశీ భాగస్వామ్య కేంద్రం లైబీరియా ఐ సెంటర్‌కు పంపబడ్డారు. కొద్దిరోజుల క్రితం ఒక తరలింపు విమానంలో హైదరాబాద్ తిరిగిరావడంతో ముగిసిన వారి బసను "జీవితాన్ని మార్చిన అనుభవం"గా వారు వర్ణించారు. "నన్ను అంతబాగా స్వీకరిస్తారని ఎప్పుడూ అనుకోలేదు. ఒక ఉపాధ్యాయురాలిగా వివిధ దేశాలనుంచి మరియు సంస్కృతులనుంచి వచ్చిన విద్యార్థులు ఎదుర్కునే సవాళ్ళపట్ల నేను ఒక ప్రగాఢ అవగాహన పెంచుకున్నాను. పనిపట్ల వారి అంకితభావం నన్ను ఆకట్టుకోవడంలో ఎప్పుడూ విఫలం కాలేదు. ఈ అనుభవం భవిష్యత్తుగురించి ఎక్కువగా ఆందోళన చెందకుండా 'ప్రస్తుత సమయం' ఆస్వాదించడం ప్రాముఖ్యతను నేను తెలుసుకునేలాగా చేసింది," అన్నారు సుష్మ.

"నేను గ్లకోమా కన్సల్టెంట్‌గా మూడునెలలకు లైబీరియాకి వెళ్ళాను. తరువాత, మరొక మూడునెలలు పొడిగించాను. అనుకోకుండా, అది మరొక మూడునెలలు పొడిగించబడింది. ఆఫ్రికన్లలో గ్లకోమా చిన్నవయసులోనే కనిపిస్తుందని, మరింత తీవ్రతరంగా ఉంటుందని పాఠ్యపుస్తకాలలో చదవడం ఒక ఎత్తు, నిజజీవితంలో దానితో వ్యవహరించడం పూర్తిగా వేరే అనుభవం. సమాజంలో అవగాహన కల్పించడానికి నేను దోహదపడగలిగినందుకు మరియు గ్లకోమాలో వారి అధ్యయనాలను కొనసాగించడానికి కొంతమంది రెసిడెంట్లను ప్రేరేపించగలిగినందుకు నేను వినమ్రతను అనుభూతి చెందుతున్నాను. లైబీరియా మరియు ఎల్విపిఇఐకి ధన్యవాదాలు - నిజంగా ఒక జీవితకాల అనుభవం!" అని ముగించారు మహేష్.

ద్వితీయశ్రేణి కేంద్రాలలో అందుబాటులో ఉన్న అధునాతన శస్త్రచికిత్సా సంరక్షణ

అత్యంత అవసరమున్న సామాజిక వర్గాల సమీపానికి అధునాతన నేత్ర సంరక్షణను అందుబాటులో ఉంచడం ఎల్విపిఇఐ నిరంతర ప్రయత్నం. 36 ఏళ్ల తమ్మిసెట్టి పోతులూరయ్యకు ఇటీవల అతని చెవి వెనుకభాగంనుంచి పూర్తి మందంత ఉన్న చర్మ గ్రాఫ్ట్‌ను సేకరించే ఒక కనురెప్ప పునర్నిర్మాణ శస్త్రచికిత్స చేయబడింది. ఇది ఒక సంక్లిష్టమైన, సమయం తీసుకునే శస్త్రచికిత్స. సాధారణంగా దీనిని తృతీయశ్రేణి కేంద్రాలలో చేస్తారు. కానీ, అవసరమైన ఈ శస్త్రచికిత్స సంరక్షణ అతని ఇంటికి దగ్గరలో ధూళిపాళలోని ద్వితీయశ్రేణి కేంద్రమయిన ఎడ్వర్డ్ & సూనా బ్రౌన్ ఐ సెంటర్‌లో అందజేయబడింది. "రోడ్డు ప్రమాదంలో అతనికయిన గాయంవలన అతని క్రింది కనురెప్ప పూర్తిగా పెరికివేయబడింది. పోతులయ్య తన కంటికి మరియు చూపుకు మరింత హాని జరుగుతుందని భయపడ్డాడు, తన రూపుగురించి ఆందోళన చెందాడు. అతను ఇప్పుడు బాగున్నాడు. ఈ క్లిష్ట సమయంలో ఒక తృతీయశ్రేణి కేంద్రానికి వెళ్ళే శ్రమ మరియు ఖర్చును అతనికి ఆదా చేయగలిగామన్నది మాకందరికీ మరింత ఆనందదాయకమైన విషయం" అంటారు. అతనికి చికిత్స చేసిన డా॥ వర్షిత వసంతపురం.

శిక్షణ

ఐపెప్ 13వ ఎడిషన్‌లో 180 మంది ఆఫ్థాల్మాలజీ విద్యార్థులు పాల్గొన్నారు. ఇది భౌగోళిక సరిహద్దులను దాటి, జ్ఞానం పంచుకోవడానికి మరియు నేర్చుకోవడానికి ప్రపంచమంతటినుంచీ విద్యార్థులను, ఫాకల్టీని ఒక వర్చువల్ వేదికపైకి తీసుకువచ్చింది. విస్తారమైన ఆఫ్థాల్మాలజీ ప్రపంచాన్ని పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థులకు పరిచయం చేయడం మరియు సమాచారపూరిత వృత్తి నిర్ణయాలు తీసుకోవడంలో వారికి మార్గదర్శకంగా ఉండటమే ఐపెప్ ఉద్దేశ్యం. అనేక ఇతర వెబినార్లు మరియు నిరంతర వృత్తిపర అభివృద్ధి కార్యక్రమాలుకూడా నిర్వహించారు.

188 విజన్ కేంద్రాలు

తెలంగాణా రంగారెడ్డి జిల్లాలో స్టాండర్డ్ ఛార్టర్డ్ బ్యాంక్ మరియు వాల్యూ మోమెంటం సౌజన్యంతో రెండు కొత్త విజన్ కేంద్రాలు ప్రారంభమయ్యాయి. దీనితో ఎల్విపిఇఐ ప్రాథమిక నేత్ర సంరక్షణా వ్యవస్థలో ప్రస్తుతం 188 కేంద్రాలున్నాయి.

జెనెటిక్స్ మరియు కంటి వ్యాధులు

డా॥ చిత్రా కన్నాబిరన్ ఎల్విపిఇఐ కల్లం అంజిరెడ్డి మోలెక్యులర్ జెనెటిక్స్ లాబొరేటరీలో ఒక సీనియర్ సైంటిస్ట్. ఇటీవల, ఆమె సమీక్షా వ్యాసాలు రెండు పేరెన్నికగన్న పత్రికలు ఆఫ్థాల్మిక్ జెనెటిక్స్ మరియు మోలెక్యులర్ విజన్‌లో ప్రచురితమయ్యాయి. జన్యుపర పరివర్తన పుట్టుకతోనే శాశ్వత దృష్టి వైకల్యం లేదా అంధత్వ లక్షణాలున్న రెటినిటిస్ పిగ్మెంటోసా (ఆర్పి) లేదా లెబెర్ కాంజినిటల్ అమౌరోసిస్ (ఎల్సిఎ) వంటి వారసత్వ రెటినల్ వ్యాధులకు దారితీయగలదనేది తెలిసిన విషయం. స్పాటా7 జన్యువులో మరియు కాంతి-గుర్తించే (ఫోటోరిసెప్టర్) కణాల జుట్టులాంటి పొడిగింపులలో (సిలియా) ప్రోటీన్ పంపడాన్ని అనుమతించే జన్యువుల సమూహంలో పరివర్తనం ఎలా సంభవిస్తుందనే వాటిపై ఈ వ్యాసాలు అంతర్‌దృష్టినిస్తాయి. ఈ ఫలితాలు జన్యు ప్రోటీన్ పునస్థాపన, కోలుకోలేని అంధత్వానికి కారణమయ్యే వంశపారంపర్య మానవ కంటి వ్యాధులతో సహా జన్యు చికిత్సకు మార్గం సుగమం చేస్తాయి.

వార్షికోత్సవాలు

ఐస్మార్ట్ ఈఎంఆర్ బృందం తమ సేవలలో 10 సంవత్సరాలు పూర్తిచేసిన మైలురాయిని జరుపుకున్నారు. హైదరాబాద్‌లోని ఎల్విపిఇఐ సిటీ సెంటర్, 9 విజన్ సెంటర్లు మరియు 3 ద్వితీయశ్రేణి కేంద్రాలుకూడా తమ వార్షికోత్సవాలను జరుపుకున్నారు.

విరాళం ఇవ్వండి

అన్ని భద్రతా చర్యలను తీసుకుంటూ మా సేవలలో 50% పేదవారికి ఉచితంగా అందించడాన్ని మేము కొనసాగిస్తున్నాము. మీ మద్దతుతో, మేము మరింత చేయగలము. విరాళానికి ఏ మొత్తంకూడా తక్కువకాదు.

మా వెబ్‌సైట్ ఆన్‌లైన్‌లో విరాళం ఇవ్వడానికి క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి